క్లుప్తంగా

వేములవాడకు చేరుకున్న జడ్జిలు



స్వాగతం పలుకుతున్న స్థానిక జడ్జిలు

వేములవాడ: వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు ఏపీ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఏ.హరిహరనందశర్మ, రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎం.లక్ష్మణ్, తెలంగాణ హైకోర్టు జస్టిస్ ఎస్.తుకారాంజీలు ఆదివారం రాత్రి చేరుకున్నారు. వీరికి జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి కిరణ్మయి, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు ఘనస్వాగతం పలికారు. జిల్లా పోలీస్ గార్డ్ ఆఫ్ హానర్‌తో సత్కరించారు. సోమవారం ఉదయం జడ్జిల బృందం స్వామివారిని దర్శించుకోనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ



ప్రచార పోస్టర్ ఆవిష్కరిస్తున్న విజయశంకర స్వామి

గంభీరావుపేట: సంకీర్తన సంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి అని అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకరస్వామి అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆయన ఆలయాన్ని సందర్శించి అనుగ్రహ భాషణం చేశారు. మే 7న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరగనున్న హైందవ భక్తి కళా సమ్మేళనాన్ని జయప్రదం చేయాలన్నారు. దానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సాగౌడ్, హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ అధికార ప్రతినిధి ఖదిజ్ఞాసి మల్లికావల్లభ, రంగనాయకులు సంతోష్‌బాబు, బట్టు రాజు, గ్రామ పురోహితులు పార్థసారథి శర్మ, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. పురాతన ఆలయం స్థానంలో నూతన ఆలయాన్ని ఇటీవల నిర్మించారు. స్వామివార్ల విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠాపనను మంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



రైతులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

తంగళ్లపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో పలుగ్రామాల్లో ఆదివారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఇటుకల రాజు, పోకల శ్రీనివాస్, రెడ్డిమల్ల ఆశీర్వాద్, ఒక్కశెట్టి రాజేందర్, కోసిని వినయ్, భాస్కర్ గౌడ్, రెడ్డిమల్ల సుఖేందర్, బొజ్జ తిరుపతి, ఉమ్మరెడ్డి అరవింద రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని మరిమడ్లలో బీజేపీ ఆవిర్భావ వారోత్సవాలను నిర్వహించారు. గ్రామంలో బీజేపీ జెండాను ఎగురవేసి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపాడి సురేందర్‌రావు, నాయకులు గొట్టె రామచంద్రం, కుమ్మరి దిలీప్‌కుమార్, కోనేటి రేణుక,శ్రీనివాస్, ఇండ్ల శ్రీనివాస్, జింక రమేశ్, దేవనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సిరిసిల్లటౌన్: వెలమ సంక్షేమ మండలి జిల్లా ఆధ్వర్యంలో సెస్ చైర్మన్, మండలి అధ్యక్షుడు చిక్కాల రామారావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు, పాదచారుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో గుజ్జునేని వేణుగోపాల్ రావు, చెన్నమనేని కమలాకర్ రావు, బొమ్మవరం దేవేందర్ రావు, బొంత వేణు గోపాల్ రావు, మేచినేని శ్రీనివాస్ రావు, మేఘమాల, మట్టపెల్లి భూపతి రావు, చీటీ రాఘవేంద్ర రావు, నాయిని కిరణ్, ఐలేని పాపారావు ,కలకుంట్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సారంపల్లిలోనే రవాణాశాఖ సేవలు

- జిల్లా రవాణా శాఖకు ఐదెకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు
- తాత్కాలిక షెడ్డు నిర్మాణం.. మొదలైన వాహనాల తనిఖీలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

తంగళ్లపల్లి: ఏళ్లుగా అద్దె భవనంలో వెళ్లదీస్తూ వాహనాలు నిలిపేందుకు కూడా స్థలం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్న రవాణాశాఖ అధికారులకు ఊరట లభించింది. మండలంలోని సారంపల్లి పరిధిలోని ప్రభుత్వభూమి సర్వే నంబర్ 46.2లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి వినియోగించుకోవాలని ఆదేశించడంతో వాహనాల తనిఖీలు, డ్రైవింగ్ లైసెన్స్ టెస్టులు నిర్వహించేందుకు అనుకూలంగా మారింది. జిల్లా రవాణాశాఖ అధికారి వి.లక్ష్మణ్ నాలుగు రోజులక్రితం భూమిపూజ నిర్వహించి వాహనాల తనిఖీని ప్రారంభించగా రవాణాశాఖ సేవలు ప్రారంభమయ్యాయి.

తీరిన చింత..

ఏళ్లుగా సిరిసిల్లలోని విద్యానగర్‌లో ప్రైవేట్ భవనంలో రవాణాశాఖ కార్యాలయం కొనసాగుతోంది. కొత్తలో చుట్టుపక్కల ఖాళీ స్థలాలు ఉండడంతో వాహనాల తనిఖీలకు ఆటంకం కలుగలేదు. కాలక్రమేణ చుట్టూ బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం జరగడంతో వాహనాలు నిలిపేందుకు ఎక్కడా స్థలం లేదు. సారంపల్లిలో ఐదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయిండంతో తిప్పలు తప్పినట్లయింది.

కొంచెం దూరమైనా సులభమే..

జిల్లా కేంద్రంలో నుంచి వాహనాల తనిఖీలు, డ్రైవింగ్ లైసెన్స్ టెస్టుల కోసం జిల్లా కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సారంపల్లికి తరలించడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దూరభారం ఉందని కొందరు తెలుపుతుండగా ఎన్ని వాహనాలైనా నిలిపేందుకు, వాహనాల తనిఖీని త్వరతగతిన పూర్తిచేసేందుకు అనుకూలంగా ఉందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. సిరిసిల్లలో వాహనాలు నిలిపేందుకు స్థలం అనుకూలంగా లేకపోవడంతో రోజూ కొన్ని వాహనాలను మాత్రమే అనుమతించేవారు. కానీ ఇప్పుడు ఎక్కువ సంఖ్యలో వాహనాల తనిఖీలు, డ్రైవింగ్ లైసెన్స్ టెస్టులు నిర్వహించే అవకాశం ఉంది.

గతేడాది రూ.37.41 కోట్ల ఆదాయం..

జిల్లా రవాణాశాఖకు 2024–2025 సంవత్సరానికి గాను రూ.37.41,50,000 ఆదాయం వచ్చినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్ తెలిపారు. ఈ మొత్తంలో వివిధ టాక్స్‌లు, సర్వీస్ చార్జీలు ఉన్నాయన్నారు. ఫైన్‌లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ కాంపౌండిగ్ ద్వారా అదనంగా రూ.1 కోటి 84 లక్షలు ఆదాయం సమకూరింది.

వాహనదారులు సహకరించాలి



వాహనాల తనిఖీలు, డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షకు సంబంధించి సారంపల్లి పరిధిలోని ప్రభుత్వ భూమిలో రవాణా శాఖ సేవలు కొనసాగుతాయి. జిల్లాలోని వాహనదారులు దీనికి గమనించి రవాణా శాఖ అధికారులకు సహకరించాలి. డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్, వాహనాల ఫిట్‌నెస్ రిజిస్ట్రేషన్ తనిఖీలు సారంపల్లిలోనే జరుగుతాయి.

– వి.లక్ష్మణ్, జిల్లా రవాణాశాఖ అధికారి

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



మరిమడ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలంలోని కొలనూర్ సింగిల్ విండో పరిధిలో రామన్నపేట, కొలనూర్, ధర్మారం గ్రామాల్లో, కోనరావుపేట విండో పరిధిలో వెంకట్రావుపేట, గొల్లపల్లి (నిమ్మపల్లి), అహ్మద్ హుస్సేన్‌పల్లి (మరిమడ్ల) గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, సింగిల్‌విండో చైర్మన్లు బండ నర్సయ్య, రాంమోహన్‌రావు, వైస్ చైర్మన్లు అనుపాటి భూంరెడ్డి, కాశవేణి మహేశ్, డైరెక్టర్లు సత్యనారాయణరావు, రాములు, జవ్వాజి దేవయ్య, సాయికిరణ్, మాజీ సర్పంచ్ సంతోష్, మాజీ ఎంపీటీసీ రేణుక, సీఈవోలు గాజుల రాజేశం, కేశవులు, రైతులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



సిరిసిల్లటౌన్: పట్టణ మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. వస్త్ర వ్యాపార సంఘం భవనంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎస్ జీవన్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా రాపెల్లి రవి, కోశాధికారిగా దూస రాజు, కార్యదర్శిగా బూర నరేశ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంఏ జిషన్, ప్రచార కార్యదర్శిగా తడగొండ వేణు, మామిడాల సూరజ్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ ప్రధాన సలహాదారుగా రచ్చ మధు, గౌరవా సలహాదారుగా టి.విజయ్, కుమార్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం



ముస్తాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహ పరిసరాలను శుభ్రంచేస్తున్న బీజేపీ నాయకులు



తంగళ్లపల్లి : జిల్లెల్లలో అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధిచేస్తున్న నాయకులు

ముస్తాబాద్: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ అన్నారు. అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ముస్తాబాద్‌లో అంబేడ్కర్ విగ్రహ పరిసరాలను శుభ్రం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, సిరిసిల్ల ఇన్‌చార్జి కరెడ్ల మల్లారెడ్డి, మండల ఇన్‌చార్జి సొల్ల క్రాంతి, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సంజీవ్, శంకర్, గిరి, మహేందర్‌రెడ్డి, గోపి, సత్తయ్య, మల్లేశ్, కృష్ణ, కార్తీక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంతో పాటు ఆయాగ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలను బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం నాయకులు శుద్ధి చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 13నుంచి 25వరకు దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు ఉడుగుల యాదగిరి, స్వామి, రాజిరెడ్డి, కిరణ్‌నాయక్, ఆంజనేయులు, తిరుపతి, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విగ్రహానికి ఆదివారం నివాళి అర్పించారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కో కన్వీనర్ ఉడుగుల యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి బుర్క సంగీత, మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, బీపేట సుజాత, మండల ఉపాధ్యక్షుడు వగల రాజుకుమార్, దాసరి గణేశ్, బొమ్మడి స్వామి, చందుపట్ల రాజిరెడ్డి, కిరణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కన్నె అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలను శుభ్రం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని విగ్రహాలను శుభ్రంచేసినట్లు పేర్కొన్నారు. నాయకులు రాజు, పోకల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, కోసిని వినయ్ యాదవ్, పాతూరి దుర్గా రెడ్డి, మధుసూదన్, శెట్టిరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సిరిసిల్లటౌన్: మాజీ వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆదివారం 17వ వార్డుకు చెందిన బూర శివ ప్రసాద్ రూ.25వేలు, కామారపు జయ15వేలు, భోగ వెంకటేశ్వర్లు 9వేలు, పులి మణికంఠకు రూ.9వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు భాస్కర్, గడ్డం రఘు, తదితరులు పాల్గొన్నారు.

గడువు పొడిగించాలి

వీర్నపల్లి: రాజీవ్ యువవికాసం పథకం గడువును మరో పదిరోజులు పొడిగించాలని బీఎస్పీ అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ కోరారు. గర్జనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వారంరోజులుగా సర్వర్ డౌన్ సమస్య వల్ల కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరేందర్, దోమకొండ అభిషేక్, లింగంపల్లి క్రాంతి, నితీష్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004–05లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను సన్మానించారు.



వైభవంగా రథోత్సవం

బోయినపల్లి: మధ్యమానేరు ప్రాజెక్టు నిర్మాణ గ్రామమైన మండలంలోని మాన్వాడలోని శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ ఉత్సవాల్లో భా గంగా ఆదివారం రథోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

హైవోల్టేజీతో గృహోపకరణాలు దగ్ధం

ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం రాత్రి హైవోల్టేజీ కరెంట్ సరఫరాతో గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. దీంతో వినియోగదారులకు భారీ నష్టం వాటిల్లింది. రాత్రి ఒకేసారి హైవోల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో ఇళ్లలోని ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, కూలర్లు, ఇతర ఎలక్ట్రికల్ వస్తువులు కాలిపోయాయి. రాత్రి కరెంట్ లేక ప్రజలు దోమలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డా రు. సెస్ అధికారుల నిర్లక్ష్యంతోనే తరచూ హై, లోవోల్టేజీ కరెంట్ సరఫరా జరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సరఫరాలో లోపాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ముస్తాబాద్: ముస్తాబాద్–పోతుగల్ ప్రధాన రహదారిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. రోడ్డు విస్తరణ పనులు పూర్తికాగా, విద్యుత్ పోల్‌ను రోడ్డుపైనుంచి తొలగించలేదు. ఈ రహదారి గుండా రాకపోకలతో ఎప్పుడు రద్దీగా ఉంటుంది. మరోవైపు రోడ్డు డివైడర్ నిర్మాణానికి స్థలం వదలగా, విద్యుత్ స్తంభాలు రహదారిపైనే ఉన్నాయి. ప్రమాదాలు జరగక ముందే ఆర్‌అండ్‌బీ, సెస్ అధికారులు ప్రమాదకర స్తంభాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
విష్ణుతేజ, సెస్ ఏఈ, ముస్తాబాద్. సెల్‌నెంబర్:9440814079

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం



కోనరావుపేట: పల్లిమక్తలో పాదయాత్ర నిర్వహిస్తున్న నాయకులు



తంగళ్లపల్లి : అంకిరెడ్డిపల్లెలో పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోనరావుపేట: రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. మండలంలోని పలిమక్త, నాగారం గ్రామాల్లో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కుట్రలను ఎండగట్టేందుకు గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి గడ్డం నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు నాగభూషణం, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, నాలుక సత్యం గొట్టె రుక్మిణి, కర్రోళ్ల భాస్కర్, మ్యాకల స్వామి చిద్రవేని ప్రభాకర్, శ్రీనివాస్, దేవరాజు, సంజీవ్, శ్రీనివాస్, సదానందం, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని ఆధ్వర్యంలో ఆదివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఓబులాపూర్, అంకిరెడ్డిపల్లె, సారంపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టోని మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు మునిగెల రాజు, శ్రీకాంత్ గౌడ్, మధుకర్ (చోటు), ప్రశాంత్, అరెపల్లి బాలు, భరత్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని గూడెం, గూడూరు గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఎల్లాగౌడ్, కొండం రాజిరెడ్డి, అంజన్‌రావు, నర్సయ్య, యాదగిరి, గిరి, విష్ణు, శ్రీధర్, రమణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాదరావు వర్ధంతి



పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇల్లంతకుంట: ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కే.భాస్కర్ రెడ్డి, నాయకులు పసుల వెంకటి, గుడిసె ఐలయ్య యాదవ్, వి.వెంకటరమణారెడ్డి, రజనీకాంత్, మామిడి రాజు, తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రమణ సార్‌కు కన్నీటి వీడ్కోలు

- అంత్యక్రియల్లో పాల్గొన్న మిత్రులు, శిష్యులు



రమణ (ఫైల్)



రమణ పాడె మోస్తున్న ఆయన మిత్రులు, శిష్యులు

ఎల్లారెడ్డిపేట: అనారోగ్యంతో మరణించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కందుకూరి రమణకు ఆయన మిత్రులు, శిష్యులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కందుకూరి రమణ అనారోగ్య సమస్యతో ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మండలంలోని తన బాల్య మిత్రులు, ఉద్యమ, ఉపాధ్యాయ సహచరులు, శిష్యులు కామారెడ్డికి తరలివెళ్లారు. రమణ అంత్యక్రియల్లో పాల్గొని.. పాడెమోశారు. ఈ సందర్భంగా రమణతో ఉన్న తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మూడున్నర దశాబ్దాల క్రితం సిరిసిల్ల కల్లోల పల్లెల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే ప్రజా సమస్యలపై ఉద్యమించారు. ఇటీవల ప్రాణహిత ఎడ్యుకేషన్ ట్రస్టును ఏర్పాటు చేసి వ్యవస్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. గతేడాది ఎల్లారెడ్డిపేట హైస్కూల్‌లోని విద్యార్థులకు బాలసాహిత్యంపై వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు. మండలంలోని నారాయణపూర్‌లో దశాబ్ద కాలం పాటు టీచర్‌గా ప్రైమరీ స్కూల్‌లో పనిచేశారు. కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ ఆదివారం మృతిచెందారు. రమణ మృతితో నారాయణపూర్‌లో అతనితో అనుబంధం ఉన్న మిత్రులు, ఆనాటి విద్యార్థులు కన్నీటిపర్యంతమయ్యారు. అంత్యక్రియల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్, ప్రాణహిత ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సభ్యులు మద్దికుంట లక్ష్మణ్, మోతె దేవిరెడ్డి, నలిమెల సత్యం, లింగాల సుదర్శన్, బొమ్మకంటి రమేశ్, పోతుగంటి అశోక్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, తిరుమల మనోహరాచారి, నంది కిషన్, యమగొండ బాల్‌రెడ్డి, లింగాల యాదగిరి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

తంగళ్లపల్లి: మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి పేకాటాడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.4500 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా: 9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
సిరిసిల్ల : శ్రీకాంత్ - 6281700456
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899